

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 15 ఏప్రిల్ 2025 | 18 పేజీలు


# ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు





**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో, కార్యాలయాల్లో వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ సమా నత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహ నీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజ లకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హ క్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

(వివరాలు లోపలి పేజీల్లో)












## అపర అయోధ్యలో అట్టహాసంగా చంద్ర రథోత్సవం

### - పెద్ద రథాన్ని చూడడానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రి – అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈ నెల 4 నుండి 16 వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం చంద్ర రథోత్సవాన్ని దేవాదాయ శాఖ, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో, (మిగతా 2లో)





## అవినీతికి కేరాఫ్‌గా కాల్వశ్రీరాంపూర్ రెవెన్యూ శాఖ..?

- మధ్య వర్తులతో వసూళ్ల పర్వం..!
- దళారుల చేతుల్లోనే అవినీతి దందా..!
- అడ్డంగా బుక్కవుతున్నా.. అదే తీరు..
- దాడులకు వెరవరు.. వసూల్ ఆపరూ..!?

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

అవినీతి, అక్రమాలకు కాల్వ శ్రీరాంపూర్ రెవెన్యూ శాఖ కేరాఫ్ అడ్రస్ గా మారిందని చెప్పుకోక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నిసార్లు ఏసీబీ అధికారులకు పట్టుబడినా రెవెన్యూ అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదనే విమర్శలు (మిగతా 2లో)



# అపర అయోధ్యలో అట్టహాసంగా చంద్ర రథోత్సవం





**(మొదటి పేజి తరువాయి)**

వేలాది మంది భక్తుల నడుమ భాజా భజంత్రీలు, మేళ తాళాలు, పండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. చంద్ర రథోత్సవంలో భాగంగా స్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద రథాన్ని చూడడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. చంద్ర రథంపై కొలువైన స్వామివారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. పెద్దరతాన్ని చూడడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజ్ కుమార్ లు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

# అవినీతికి కేరాఫ్‌గా కాల్వశ్రీరాంపూర్ రెవెన్యూ శాఖ..?

**(మొదటి పేజి తరువాయి)**

వ్యక్తమవుతున్నాయి. ఎక్కడో పట్టుబడితే తమకేంటి.. మేం మాత్రం ఇలాగే ఉంటాం.. మా ఆఫీసులో లంచం ముట్టనిదే.. ఏ పని చేయం.. అన్నట్లుగా మారిపోయారు..

**- తరచూ చిక్కినా.. మారని తీరు..**

తెలంగాణ రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాలో ఎక్కడో ఒకచోట తరచూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్నప్పటికీ రెవెన్యూ శాఖ ఉద్యోగుల్లో మార్పు మాత్రం రావడం లేదు. గుట్టుచప్పుడు కాకుండా .. మధ్య వర్తులు ఆఫీసులో అడుగుపెట్టకుండానే ఫోన్ ద్వారానే నడిపిస్తున్నారు. మధ్యవర్తుల పనితనం అధికారులకు బాగా కలిసి వస్తూ.. మూడు పువ్వులు ఆరు కాయలుగా అవినీతి దందా నడుస్తుంది..

**- ఏ పని కావాలన్నా.. చేతులు తడపాల్సిందే..**

కుల ధ్రువీకరణ పత్రం నుండి భూముల రిజిస్ట్రేషన్ ల వరకు రెవెన్యూ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా.. ముడుపులు ముట్టాలి లేదా చేతులు తడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ధృవీకరణ పత్రం కోసమైనా.. ఇతర అన్ని అవసరాలకు మీసేవ కేంద్రాల్లోనే దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా కేంద్రాల్లోని నిర్వాహకులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ.. పని చేపిచ్చుకుంటున్నారు.

**- మీ సేవ ద్వారానే మామూళ్లు..!?**

మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకునే పత్రాన్ని బట్టి మీసేవ నిర్వాహకుల ద్వారానే మామూళ్ళు మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది. పత్రానికి సంబంధించిన మామూలు మీ సేవ నిర్వాహకుడికి ఇస్తేనే సర్టిఫికెట్ ఇచ్చే పరిస్థితి ఉంది. మీసేవ కేంద్రానికి తీసుకెళ్లి మాట్లాడిన తర్వాత పని త్వరగా పూర్తి చేసేలా పరస్పరం అవగాహనకు వస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ నేరుగా కార్యాలయానికి వెళ్తే మాత్రం చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితులు నెలకొనడంతో బాధితులు విధిలేక మామూళ్లకు ఒప్పుకోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

**- రైతుల నిలువు దోపిడీ.**

మండలంలో చాలామంది రైతులు చిరునామా మార్పిడి, కుటుంబ సభ్యుల ధృవీకరణ, నివాస, ఆదాయ, తదితర రెవెన్యూ సేవలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఓ గ్రామంలో ఒక రైతు సుమారు గత కొన్నేళ్ల క్రితం పెద్దపల్లి రిజిస్ట్రేషన్ ఆఫీసులో కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీ మ్యూటేషన్ చేసుకోకపోవడంతో దానిని ఇప్పుడు సరిచేయడానికి ఓ దళారి రైతు నుండి రూ లక్ష నుండి.. లక్షా 50 వేల వరకు వసూలు చేస్తున్నారని సమాచారం. అలాగే ఒక రైతు తన ఇంటిపేరు, తన భార్య పేరు తప్పు దొరలడంతో దానిని సరి చేయడానికి దళారు రూ 40 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. ఒక రైతు తన వ్యవసాయ పట్టా భూమి పొరపాటున అసైన్డ్ భూమి అని పడడంతో దాని మార్పు కోసం రూ 30 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. ఒక రైతు గతంలో తన తాత పేరుపై పట్టా కావడంతో దానిని మార్చడానికి దళారు రూ. 60 వేలు వసూలు చేసినట్లు సమాచారం. ఒక యువకుడు తమ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ కోసం మీసేవ ద్వారా దళారి రూ 3 వేల రూపాయలు డిమాండ్ చేయగా సదరు వ్యక్తి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పగా తిరిగి సర్టిఫికెట్ ఇచ్చిన దాఖలాలు ఉన్నట్లు సమాచారం.

**- పెరిగి పోతున్న దళారీ వ్యవస్థ..**

రెవెన్యూ శాఖలో దళారీ వ్యవస్థ పెరిగి పోతున్నట్లు తెలుస్తోంది. గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులు అవినీతి నిరోధక శాఖ పట్టుబడేందుకు దళారులే ప్రధాన కారణమని పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రస్తుతం గ్రామాల్లో దళారి వ్యవస్థ రోజురోజుకు పుంజుకుంటుందని, అధికారులు నేరుగా కాకుండా దళారుల ద్వారానే లంచం తీసుకుంటూ తమ చేతులకు మట్టంటకుండా తెలివిగా వ్యవహరిస్తున్నామని అనుకుంటున్నారు. కానీ దళారీ వ్యవస్థ వల్లే వారు ఏసీబీ వలలో చిక్కుతున్నారన్న విషయం మాత్రం పట్టించుకోవడం లేదు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆ దిశా దృష్టి సారిస్తూ.. అవినీతి అధికారుల ఆట కట్టించాల్సిన అవసరం ఉంది..

**- శ్రీరాంపూర్ మండలంలోనే అధికం..**

రెవెన్యూ ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన విషయంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం ముందు వరసలో ఉంది. అయినా తహసిల్దార్ కార్యాలయంలో దళారుల వ్యవస్థ మారకపోవడం ఆశ్చర్యకరమే. ఈ తతంగమంతా సిబ్బంది కను సన్నల్లోనే నడుస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించి తహసిల్దార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మ దిన వేడుకలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి,తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు కనకం రాములు,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయ కులు మామిడి విద్యాసాగర్,కన్నం నర్సయ్య, మాతంగి శంకర్,గూడ కమలాకర్, వడ్లూరి శంకర్,అలువాల సంపత్, కన్నం అంజయ్య, లక్ష్మణ్,సంగుపట్ల మల్లేష్, నగునూరి బాబన్న, అల్వాల కుమార్,తాటి పెల్లి సంపత్,లింగం కుమార్, కవ్వంపల్లి రవి, బోౖర వంశి,దొంత కనకయ్య ,తిరుపతి,రోడ్డ మహేష్, అసంపల్లి అశోక్,ఎల్క ప్రేమ్ చంద్,దాసరి రాజశేఖర్, దొంత తరుణ్



,ప్రసాద్,ఓరుగంటి మల్లయ్య, బట్టు తిరుపతి శ్రీనివాస్ తాటిపల్లి రాజు కనకం నరేష్ ఎలగందుల విష్ణు, రేపాక బాబు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రక్తదానం శిబిరం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఒక మహనీయుని జయంతి రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, రక్తదానం వల్ల ఆపదలో ఉన్నవారికి ప్రాణం కాపాడినట్లు అవుతుందని అన్నారు. రక్తదాన శిబిరంలో 60 మంది పైగా రక్తదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్కరమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పలువురు ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పై పూల కుండీల ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటిలోని 26 వార్డులో ఇల్లందుల వీధిలో సిసి రోడ్డుకు ఇరువైపులా మాజీ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహ రెడ్డి సొంత ఖర్చుతో 20 పూల కుండీలు ఏర్పాటు చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వార్డును సందర్శించి సిసి రోడ్డును అందం గా తయారు చేసిన కౌన్సిలర్ ను అభినందించారు. ప్రతి వార్డులోనూ ఇలాగే మొక్కలు పెంచాలని, పర్యావరణ సమతుల్యాన్ని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, సూపర్ వైజర్ ప్రతాప రాజు, శివ కుమార్, నాగేశ్వర్ రావు, బిక్షపతి, సంజీవ్ రావు, కుమారస్వామి, మోహన్, తిరుపతి, అవినాష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎస్ ఐ తాండ్ర నరేష్**

**సూర్య గన్నేరువరం**



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ తాండ్ర నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రం గన్నేరువరం తోపాటు వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎస్ ఐ తాండ్ర నరేష్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు .ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, మాజీ ఎంపీపీ నేత సుధాకర్, నాయకులు చింతల శ్రీధర్ రెడ్డి, నేత జీవన్, కవ్వంపల్లి రాజయ్య, బొడ్డు శ్రీనివాస్ అధిక సంఖ్యలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన బీజేపీ నాయకులు

**సూర్య గన్నేరువరం**



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ కాదా? అని బీజేపీ మండల అధ్యక్షుడు నికేశ్ ప్రశ్నించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక న్యాయం పరిరక్షణకు తమ పార్టీ కృషి చేస్తోందని, అసలైన రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు బీజేపీ వైపే నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ స్టేట్ కౌన్సిల్ నెంబర్ విలాసాగరం రామచంద్రం గంట గౌతమ్ పేరం రాజు తూముల రమణ జాలి శ్రీనివాస్ రెడ్డి బుర్ర సత్తయ్య కొలుపుల వేణు గూడూరి జగన్ వినయ్ విలాసాగరం రాము దొగ్గల జగన్ సంతోష్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో 30 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ భాగంగా నూతన అంబేద్కర్ చౌరస్తా,కాంస్య విగ్రహాన్ని సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ గీతే, గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ,ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వం పక్షాన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకొనేల 30 లక్షలతో కూడలి అభివద్ది చేయడం జరిగిందని, కూడలి అభివృద్ధికి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకుని నేడూ కూడలి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఒక బిసి బిడ్డగా ఎవరు అడగకున్న నేను కాంస్య విగ్రహాన్ని అంబేద్కర్ స్పూర్తి తీసుకొని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఆనాడు వారు బడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందించారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తూ ముందుకు పోతుందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ఆమోదం తెలపడం జరిగిందన్నారు.30 సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నా ఎస్సి వర్గీకరణ చేయడం జరిగిందని, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సి వర్గీకరణ అమలు చేయబోతున్నామన్నారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎకరం భూమి సేకరణ నిధులు మంజూరు అయ్యారు. రాజకీయాలకు అతీతంగా వేములవాడ అభివృద్ది చేయడం జరుగుతుందని, రాజన్న ఆలయ అభివృద్ధికి గత బడ్జెట్ లో 50 కొట్లు మొన్నటి బడ్జెట్‌లో 100 కొట్లు కేటించడం జరిగిందని, అన్నదాన సత్రం 35 కోట్లతో నిర్మాణం కోసం టెండర్లు పూర్తి అయ్యాయన్నారు.కాంస్య విగ్రహాన్ని నా చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం పూర్వ జన్మ సుకృతం అన్నారు.రాబోవు రోజుల్లో వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ది చేస్తూ ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## వార్డులలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాలు ప్రారంభం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో భారతీయ జనతా పార్టీ ఆఫీసులు ప్రారంభ ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్‌లోని 8,9,22,23, 24,28 వార్డులకు సంబంధించిన బిజెపి పార్టీ కార్యాలయాలు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వాడవాడల పార్టీ ఆఫీసు ఓపెన్ చేసి జెండా కార్యక్రమాలు నిర్వహించుకొని మున్సిపల్‌లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానీయుడైనటువంటి జయంతి రోజు వేములవాడలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు ప్రారంభించడం ఆనందదాయకంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు పట్టణ, కార్యదర్శులు పూరి స్థాయి, పట్టణ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకునేది లేదు

**సూర్య, చందుర్తి**



రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకునేది లేదని రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుని పై ఉన్నదని రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను గ్రామ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి దళిత సంఘం నాయకులు, మండలంలోని వివిధ కులసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య,అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, మహిళలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా పోలీస్ కానిస్టేబుల్‌లు మహిళలు, యువకులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందిని సిఐ వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకురాళ్లు, దళిత సంఘాల నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**- బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్లా పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చేర్పర్సన్ జిందం కళా చక్రపాణి, మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మి నారాయణ, మాజీ గ్రందాలయ మాజీ చేర్మన్ ఆకునూరి శంకరయ్య, అర్బన్ బ్యాంకు వైస్ చేర్మెన్ అడ్డగట్ల మురళి, బీఆర్యస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మ్యాన రవి, ఉపాధ్యక్షులు యం.డి సత్తర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సంఘం నాయకులు

**సూర్య, తంగళ్లపల్లి**



లక్ష్మీపూర్ గ్రామంలో సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి కుమార్తె బద్దం సత్తవ్వ ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు (సింగిల్ విండో చైర్మన్) గుండారపు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు ఏసీరెడ్డి రాంరెడ్డి, మిట్టపల్లి జవహర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, వేములవాడ**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ తహశీల్దార్ విజయ్ ప్రకాష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జాతీయ అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె ఆవిష్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సిరిసిల్ల అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్ఓ నరేందర్‌తో కలిసి ఎస్పీ ఈ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1994 ఏప్రిల్ 14న ముంబై డాక్ యార్డ్‌లో జరిగిన నౌక అగ్ని ప్రమాద సంఘటనలో సహాయక చర్యలు చేపడుతూ అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలను చైతన్యవంతులను చేసే దిశగా కార్యక్రమాలు చేపడతారని వివరించారు. వారం రోజుల పాటు అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఏఎఫ్ఓ నరేందర్ వెల్లడించారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి

**సూర్య బోయినపల్లి**



మండలంలో పలు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ పార్టీ నేతలు జయంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని తడగొండలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్**

**సూర్య, ఇల్లంతకుంట**



నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. అంబేద్కర్ 134వజయంతిని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రాహానికి పుల మాలలు వేసిఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలో శుభ కార్యక్రమంలో పాల్గొనన్న అనంతరం అనారోగ్యంతో బాదపడుతున్న వారిని పరమార్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు, బిఆర్ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి పర్శరాములు, పట్నం అశ్విని-శ్రీనివాస్, సావనపల్లి వనజ-అనిల్, మీసరగండ్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, కొట్టె వెంకన్న, చదువల సతీష్, అంతగిరి భాస్కర్, దొంతుల శంకర్, బాబు సింగ్, పట్నం మహేందర్, సతీష్, కదురు శేఖర్, దయ్యాల మధు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘ సభ్యులకు డప్పుల వితరణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామ మాజీ సర్పంచ్ కొలుముల అంజమ్మ సోమవారం గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులకు 10 డప్పులను వితరణగా అందించారు. అంజమ్మ-బాల్రెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారికి డప్పులు అందించారు.

### రాజ్యాంగ స్ఫూర్తితో...

# ప్రజల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

- రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి
- మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు
- 101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. బగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని



మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడం లో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు, పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజుల లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్‌కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సంబంధిత ఆర్ అండ్ బి ఎస్.ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య ఎలిగేడు**



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని పలువురు అధికారులు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం పీ డీవో భాస్కర రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి శివ, మాజీ ఎంపీపీ స్రవంతి-మోహన్ రావు, మాజీ సర్పంచ్ అర్శ నపల్లి వెంకటేశ్వర రావు, నాయకులు పెద్ది సమ్మయ్య, కవ్వంపల్లి బాపయ్య,మల్లారం అంజయ్య, రాయపాక మనోహర్, కవ్వంపల్లి గోపాల్, గోస్కి శ్రీనివాస్, సతీష్ కుమార్, సందీప్, శివపల్లి రాజేశం, ఆడెపు రమేష్, కళ్లెం లక్ష్మణ్, గౌరీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన కార్మికులకు సన్మానం

**సూర్య పాలకుర్తి**



పదవీ విరమణ పొందిన కార్మికులను సోమవారం అల్ట్రాటెక్ యాజమాన్యం కార్మిక సంఘం పన్నాల లక్ష్మయ్య, రామ్‌టెంకి శంకరయ్యలను శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను అధికారులు కార్మిక నాయకులు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం సుఖమయం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అధికారులు కర్ణ కంటి సదానంద, కట్టే కోల శ్యాం గోపాల్ రావుతో పాటు యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, కాంట్రాక్టర్స్ గోవింద్, పోచంతో పాటు యూనియన్ బాడీ మెంబర్స్ హాజరయ్యారు.

## హార్వెస్టర్ ఢీకొని కూలీ మృతి, ఒకరికి గాయాలు

- మొట్లపల్లిలో విషాదం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హార్వెస్టర్ ఢీకొని కూలి మృతి చెంది, ఒకరికి గాయాలు కావడంతో మొట్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో హార్వెస్టర్ ఢీకొని మోట్లపల్లి గ్రామానికి చెందిన దాసరి కనకమ్మ మృతి చెందగా రాగుల వసంత కాలు విరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ప్రకారం మొట్లపల్లి గ్రామం నుండి సోమవారం వెంకట్రావుపల్లి గ్రామానికి వరి పొలంలో కల్తీ విత్తనాలు వేరడానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా వెంకట్రావుపల్లి తాటి వనం వద్ద ఆర్టీసీ బస్సు రావడంతో సైడ్ ఇవ్వడానికి హార్వెస్టర్ డ్రైవర్ డెక్కు పెట్టుకొని అజాగ్రత్తగా హార్వెస్టర్ వెనుక ఉన్న ఆటోను గమనించక పోవడంతో ఆటోలో నుండి దిగిన కనకమ్మను హార్వెస్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కాగా ఆమెతో ఉన్న మరో కూలి వసంతకు కాలు విరగడంతో 108 వాహనం ద్వారా చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. కాగా వీరితో వచ్చిన కూలీలు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి వచ్చి విషయం తెలుసుకున్న గ్రామస్తులు జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య- సుల్తానాబాద్**



భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినూపాల ప్రకాష్ రావు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కళ్లేపల్లి జానీ, శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, చిలుక రాజేశం వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు అంబేద్కర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని మంథని బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ హరి బాబు అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ నందు రాజాపూర్ గ్రామానికి చెందిన లాయర్ నూనేటి అంజి యాదవ్ న్యాయ కార్యాలయాన్ని మంథని బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ హరిబాబు ప్రారంభించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్య క్రమంలో రాజాపూర్ మాజీ సర్పంచ్ పాశం ఓదెలు, గంట వెంకటరమ ణారెడ్డి, మేకల మారుతి యాదవ్, నునేటి రమేష్, పలితం సత్యం యాదవ్, మాటేటి రవి, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మన అందరికీ టార్చ్ బేరర్

- ఎమ్మెల్యే మక్కాన్సి సింగ్

**సూర్య పాలకుర్తి**



అసమానతలు లేని సమాజం కొరకు అంబేద్కర్ శ్రమించాడని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. ఆయన మండలం లోని కుక్కల గూడూరు గ్రామంలో జరిగిన అంబెద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# ‘ఖని’ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## - అంబేద్కర్ రాజ్యాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు దిక్సూచి

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరిగాయి. గోదావరిఖని పట్టణంలోని మున్సిపాల్ టీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ఆ మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం



ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు చెప్పారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు, తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదుపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ (ఎఫ్ఎసి). జె.అరుణశ్రీ, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తదితరులతోపాటు పలువు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సింగరేణి రామగుండం ఏరియా-1 డిజిఎం(పర్సనల్) డి.కిరణ్ బాబు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. ముందుగా పట్టణ ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు మహిళలు, డప్పు కళాకారులు, కోలాటం బృందం తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిఎం కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భారీ కేక్ ను కోసి అందరికి తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ఏరియా-1 లోని జిడికె-1, 2, 2ఏ, ఫైవింక్లయిన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, జిడికె-11 ఇంక్లయిన్‌తో పాటు అన్ని గనులు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో బాబా సాహెబ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కె.స్వామి, సిఎంఒఏఐ ప్రెసిడెంట్ దామోదర్ రావు, ఎస్సీ లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్టీ లైజన్ ఆఫీసర్ తేజావత్ సురేష్, ఎస్సీ, బిసి లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సెంట్రల్ ఉపాధ్యక్షులు జనగామ నర్సయ్య, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఆరేపల్లి హరీష్, జైపాల్ జాదవ్, తిరుపతి, బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, ఇంచార్జ్ ఎస్.ఓ.టు జిఎం సాయి ప్రసాద్, ఇతర అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మపురిలో



అంబేద్కర్ భవనం కావాలని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే అనువైన స్థలాన్ని చూసి 20 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని, అందులోనే ఒక లైబ్రరీని కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, రఫీయుద్దీన్, సింహరాజు ప్రసాద్, స్తంభంకాడి గణేష్, రంగు అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**సూర్య రుద్రంగి**



భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమ వారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన తండా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్థ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్ఐ అశోక్, నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్ని గ్రామాల్లో నాయకులు గ్రామ పంచాయతీల వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు నిరు పేదలు సంక్షేమ ఫలాలను అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాందాస్, నాయకులు దయ్యాల నారాయణ, నంద్యాడపు వెంకటేష్, గొల్లెం నర్సింగ్, దాసరి గంగారాజం, పెద్దులు, సింగారపు గంగారెడ్డి, గంగాధర్, శ్రీనివాస్లతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య మంథని**



మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి మాల మహానాడు సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంథని పట్టణంలోని మాల మాహానాడు భవనం నుంచి ర్యాలీగా బయలుదేరి మంథని పుర వీధుల నుండి నృత్యాలు చేసుకుంటూ జై భీమ్,జై మాల అనే నినాదాలతో మంథని పట్టణం మార్మోగింది.అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు నూకల బాణయ్య,నూకల శంకర్, జంజర్లరాజు,ఆర్లబాపు, రాదండి శంకర్,అప్పల పోచమల్లు,జంజర్ల శ్రీనివాస్,జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు, ఎరుకల ప్రవీణ్,కారంగుల తిరుపతి, బడికల నరసయ్య, ఎరుకల వెంకటి, ఎరుకల మధు, మాల మహానాడు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలో పందుల కోసం ఆహారం వెదజల్లుతున్నారు

**- ఇబ్బందుల్లో కాలనీ వాసులు....**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. యజమానులు పందుల పెంపకం కోసం కాలనీలో ఆహారంను వెదజల్లుతున్నారు. దీంతో విచ్చలవిడిగా పందుల స్వైర విహారంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

**- పివిరావు, సెంటినరీ కాలనీ**

## అకాల వర్షాలు కురవద్దని రామాలయంలో ముడుపు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రం లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో అకాల వర్షాలు కురవద్దని సోమ వారం రాత్రి రైతులు ముడుపుకట్టారు. మండలంలో వడగండ్ల వర్షాలు కురవద్దని, అకాల వర్షాలతో పంటలు నష్టపోకుండా ఉండాలని ప్రతి ఏటా మాదిరిగానే సోమ వారం రామాలయంలో పూజలు నిర్వహించి రైతులు ముడుపు కట్టారు. ఇలా ముడుపు కట్టడం వల్ల పంటలు నష్టపోకుండా ఉంటాయని ఇక్కడి రైతుల ప్రగాఢ విశ్వాసం.

## హనుమాన్ దేవాలయంలో యంత్ర ప్రతిష్టాపన

**సూర్య కోనరావుపేట**



మండలంలోని కొండాపూర్ హనుమాన్ తండా లో హనుమాన్ దేవాలయంలో యంత్ర ప్రతిస్థాపన నిర్వహించారు పుర ప్రముఖులు గ్రామ ప్రజలు, గ్రామ పురోహితులు కొంచకంటి ఆంజనేయ శర్మ,హరి శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్టలో భాగంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించారు.

## కన్నుల పండుగగా బాలనాగమ్మ నాటక ప్రదర్శన

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండ లంలోని కనగర్తిలో శ్రీ వేణు గోపాల స్వామిరెడ్డి సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుతల బాల నాగమ్మ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. గాంధీ విగ్ర హం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అనుపాటి బాపు రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న రంగస్థ నాటక ప్రదర్శనలు, కళలను కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమైందన్నారు. బాలనాగమ్మ ఇతివృత్తంతో చేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాసర్ల మల్లారెడ్డి, బెంద్రం శ్రీనివాస్ రెడ్డి, పోగులు రవీంద్రరెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల చైర్మన్‌గా లావుడ్యా నరహరి

**సూర్య రుద్రంగి**



జాతీయ మానవ హక్కుల కమిటీ రుద్రంగి మండల చైర్మన్గా లావుడ్యా నరహరి నియామకమైనట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ మిల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి సోమ వారం ప్రకటనలో తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ, రాష్ట్ర చైర్మన్ ఆదేశాల మేరకు మండల కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లావుడ్యా నరహరి మాట్లాడుతూ మండలంలో మానవ హక్కులను పరిరక్షించేందుకు కృషి చేస్తామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిటీ, రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రమనీయం.. గంభీరావుపేట సీతారాముల రథోత్సవం..

## - కన్నుల పండువగ బ్రహ్మోత్సవాలు - రాములోరిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సీతారాముల రథోత్సవం కన్నుల పండువగ జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ భక్తిశ్రద్ధలతో పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల గోవింద నామ స్మరణలతో పురవీధులు మారుమోగాయి. వేడుకను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. డప్పు వాయిద్యాల నడుమ భక్తుల గోవింద నామ స్మరణతో రథం ముందుకు కదిలించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. యువకుల కేరింతలు నృత్యాలు భాజా భజంత్రీల మధ్య రాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పొడవున యువకులు గ్రామస్తులు మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని కట్న కానుకలు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు దగ్గర ఎండి అన్ని ఏర్పాట్లు చూసుకున్నారు. భక్తులకు పలువురు మంచినీరు అంబలి మజ్జిగ వితరణ చేశారు. రథోత్సవం ముందు మహిళలు కోలా టాలు నృత్యాలతో అలరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పెద్ద ఎత్తున జాతర ఏర్పాట యింది. మంగళవారం ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.





# అంబేద్కర్ అందరివాడు

## - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు

## - నివాళులర్పించిన ప్రభుత్వ విప్, కలెక్టర్,ఎస్పీ, ప్రజా ప్రతినిధులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని, నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

## - మంథని లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## - పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని డివిజన్ కేంద్రంలోని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్సీ దళిత సోదరులు కమిటీ హాల్ చాలా చిన్నదిగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు కి విన్నవించగా తక్షణమే స్పందించిన మంత్రి కోటి రూపాయలతో అత్యాధునిక హంగులతో కమ్యూనిటీ హాల్, స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎస్సీ సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.






# అన్ని వర్గాలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్.

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు. భారతీయ సమాజంలో దళితులు, పేదలు, మహిళల కు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. కార్యక్రమమ లో అదనపు ఎస్పి భీమ్ రావ్, డి సి ఆర్ బి డిఎస్పి సురేష్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్..

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని, దేశ అభివృద్ధికి అంబేద్కర్ దిశా నిర్దేశం చేసారని తెలిపారు. ప్రపంచం గర్వించ దగ్గిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గంలో నడిచి, దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక వివక్షలను, అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని తెలిపారు. అంబేద్కర్ ఏ వర్గానికి చెందిన వారు కాదని, ప్రతి వర్గం లో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించారని , సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి తరానికి అంబేద్కర్ చరిత్ర స్ఫూర్తిదాయకం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి**

**సూర్య, వేములవాడ**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకరమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి అన్నారు. సోమవారం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవి మాట్లాడుతూ నేడు దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, పరిపాలన, తదితర విధానాలు అంబేద్కర్ కృషి ఫలితమేనని అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో ఉద్యమకారుడుగా, న్యాయవాదిగా, కేంద్రమంత్రిగా ఎన్నో గొప్ప పదవులు చేపట్టడంతో పాటు రాజ్యాంగ నిర్మాణంలో కీలక వ్యక్తిగా, బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అని, అంబేద్కర్ చూపిన బాటలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవమని, ఆయన సేవలను కొనియాడారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న న్యాయవాదులకు సన్మానం చేశారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ న్యాయవాదులను అంబేద్కర్ జయంతి సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా బార్ అధ్యక్షులుగా పనిచేసి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ అధ్యక్షులను శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం కోర్టు కాంపౌండ్ లో పండ్ల మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, గుడిసె సదానందం, పెంట రాజు, విద్యాసాగర్ రావు, కిషోర్ రావు జంగం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపల్లి అంజయ్య, గొంటి శంకర్, నగుబోతు విష్ణుకుమార్, బొజ్జ మహేందర్, బొడ్డు దేవయ్య, రాజశేఖర్ రెడ్డి, వంగల కర్ణ, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, పిల్లి నాగేంద్రబాబు, ఉల్లెందుల అనిల్, మారుమోకం అనిల్, కనపర్తి రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, భూర సరిత, పావని మమత నాయిమా నాసారి తదితరులున్నారు.

## ఇల్లంతకుంట వాణినికేతన్ స్కూల్ ఉపాధ్యాయుడికి అమలాపురంలో పురస్కారం.

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలకేంద్రంలోని వాణినికేతన్ స్కూల్ ఉపాధ్యాయుడైన తునికి తిరుపతి కి ఆంధ్రప్రదేశ్ లో ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోనసీమ రచయితల సంఘం,శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించగా పురస్కారంను అందజేశారు. ఉగాది కవి సమ్మేళనానికి తునికి తిరుపతికి ఆహ్వానం రాగా కవి సమ్మేళనంలో పాల్గొని అత్యుత్తమ కవిత గానం చేసినందులుగాను కోనసీమ జిల్లా రచయితల సంఘం శ్రీ శ్రీ కళావేదిక వారు తునికి తిరుపతి ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ప్రాంతాల బేధం లేకుండా అత్యుత్తమ కవిత ప్రదర్శన చేసినందుకు గాను తిరుపతిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేశామని శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలియజేశారు. ఉగాది పురస్కారం రావడం అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని,కవిత రచన పై ఉన్నటువంటి మక్కువ అంత దూరం తీసుకు వెళ్లిందని తిరుపతి తెలియజేశారు. ఈ పురస్కారంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,కొల్లి రమావతి, ఈశ్వరి భూషణం జనార్ధన్, స్థానిక రాజకీయ నాయకుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారాన్ని అందుకున్నందుకు గాను వానికేతన్ హై స్కూల్ యాజమాన్యం తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,శ్రీనిధి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారం తోరూ. 1కోటి30 లక్షలనిధులు

**- సి సి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం**

**సూర్య, ఇల్లంతకుంట**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఇల్లంతకుంట మండలానికి రూ.1 కోటి 30 లక్షల నిధులను కేటాయించారు.గ్రామాల్లో మట్టి రోడ్లను సిసి గా మార్చేందుకు అందులో భాగంగా తాళ్లపల్లి గ్రామంలో పల్లె సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణంపనులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, ఉపాధ్యక్షులు గుంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, చక్రాల కార్తీక్, గ్రామ ప్రజలు సింగిరెడ్డి వెంకటరామ్ రెడ్డి, అబ్బు నారాయణరెడ్డి, అబ్బా శ్రీనివాస్ రెడ్డి, సామ భాగ్యరెడ్డి, నాంపల్లి హరీష్, కనకయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**- టియుడబ్ల్యూజే 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్**

**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**సూర్య, వేములవాడ:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని టీయూడబ్ల్యూజే 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అంబేద్కర్ కు పూలమాలవేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ నేటి తరానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర స్ఫూర్తిదాయకమని, బ బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ రాజ్యాంగఫలాలను అందించారని, ఆయన చూపించిన బాటలో నడిచినప్పుడే ఆయన ఆశలను మనం నెరవేర్చిన వారి మౌతామని అన్నారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవని, ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోందని తెలిపారు.

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని నిరసన

**సూర్య, వేములవాడ**

కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్డుపై చేరి నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేములవాడ పట్టణంలోని సాయినగర్ లోని ద్వారకానగర్ 13 వ వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో ఇళ్లలో నుండి వచ్చిన డ్రైనేజీ నీరు రోడ్డుపై చేరుతుంది. దీంతో కాలనీ దుర్గంధం వేదజల్లి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు మార్లు అధికారులకు తమ గోడు వెల్లబోస్తుకున్న నామమాత్రనే స్పందిస్తున్నారని మాకు శాశ్వత పరిష్కారం చూపాలని వెంటనే మున్సిపల్ సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై శానిటేషన్ అధికారులను వివరణ కోరగా డ్రైనేజీ నిర్మాణం త్వరలోనే చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు మమత, శ్రీ లక్ష్మీ, వనజ, శ్వేత, సత్తవ్వ, విజయ, నస్రీన్, పద్మ, మల్లయ్య, సత్తన్న, సువర్ణ, జ్యోతి, వసంత, రమ తదితరులు పాల్గొన్నారు.



## భారత పౌరులకు స్వేచ్ఛ సమానత్వం కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**- పూలే-అంబేద్కర్ జ్ఞాన వేదిక ఫౌండర్ మారంపల్లి రవీందర్**

**సూర్య - కథలాపూర్**



భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారత పౌరులకు స్వేచ్ఛ సమానత్వం కల్పించిన మహోన్నత వ్యక్తి డా: బి ఆర్ అంబేద్కర్ అని పూలే-అంబేద్కర్ జ్ఞాన వేదిక ఫౌండర్ మారంపల్లి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల మాదిగ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో,అన్ని గ్రామాల్లో ఆయన విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీనవర్గాలకు కోసం అహర్నిశలు శ్రమించి, వారి అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈ రోజు బడుగు బలహీనవర్గాలకు దారి చూపాయని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, మాదిగ సంఘం మండల అధ్యక్షుడు కలిగోట రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు చెదలు సత్య నారాయణ,నాగరాజు, అజీమ్, దోప్పల జలంధర్ లు ఆయన విధానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెడ్డు అంజయ్య,పానుగంటి భూమ గంగారాం,సింగారపు చిన్నయ్య, వినోద్, కిషన్, ఆకుల శంకర్ , రాజేష్, ప్రభాకర్, లక్ష్మి నర్సయ్య, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పదవ వార్డులో జై బాపు జై భీమ్ జై సంవీదాన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డ్ చిన్నబోనాలలో చల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,వార్డ్ ఇన్చార్జి నేరెళ్ల శ్రీకాంత్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం,విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు,మండలం లో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని,పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పదవ వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

**సూర్య గంభీరావుపేట**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు ఆయన సేవలను స్మరించుకుని అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

## - అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘన నివాళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కొనియాడారు.. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా దేశానికి



వారందించిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జమీలుద్దీన్ , మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు గోనె రవి, చంద్రపల్లల అజయ్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య గడ్డం శ్రీనివాస్ ఎర్రం కనకా రెడ్డి చిలుక హనుమంత రెడ్డి జేరిపోతుల వాసు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు దోహదపడిందని నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి చల్ల హరి శంకర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ..వారు రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు దోహదపడిందని, నేటి యువత వారు ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారత దేశం యువత మేధో శక్తి ద్వారా.. ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రథమ స్థానంలో ఉంటుందన్న వారి మాటలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొ%శీ%సాల శ్రీనివాస్, బండారి వేణు, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు చౌకత్, నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ రవి నాయక్, సుడా మాజీ డైరెక్టర్ రవి వర్మ , నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరు మోహన్, 42వ డివిజన్ %దీ=వా% పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, శాతవాహన యూనివర్సిటీ ఇన్చార్జి చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ జల్లోజి శ్రీనివాస్ ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి నవీన్ నర్సింగరావు నయీమ్ ధీరజ్ నిజాం నదీమ్ సుధీర్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన టీపీటీఎఫ్

**సూర్య కరీంనగర్ టౌన్**

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని టిపిటిఎఫ్ తెలంగాణ ప్రొగ్రేసీవ్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ స్థానిక అంబేద్కర్ స్టేడియం లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ కొలుగూరి కిషన్ రావు,కోట రామస్వామి, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాగల్ల చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు, కార్యదర్శులు రవీందర్, రామస్వామిలు,ముఖ్య కార్యకర్తలు ఎన్. బాలయ్య, రాజనర్సు, రాజేశ్వర్ రెడ్డిలు , సభ్యులు పాల్గొన్నారు.




## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లంద కుంట మండల కేంద్రంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమని, జాతికి న్యాయం నేర్పిన మహానేత, పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గూడపు సారంగపాణి ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, ఎక్కటి సంజీవరెడ్డి, జిల్లెల సందీప్ రెడ్డి, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, బండి మల్లయ్య, అన్నారపు సాయి, గూడెపు ఓదెలు, మనసాని రవి, ఆరే రమేష్ రెడ్డి, కోడం శ్రీనివాస్, మ్యాడిద తిరుపతిరెడ్డి, కురిమిండ్ల చిరంజీవి, రేణి కుంట్ల రవీందర్, నరేష్ భోగం చిరంజీవి, గంధం రవీందర్, పసునూటి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, జమ్మికుంట**



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పోడేటి రామస్వామి,మారపెల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య, శీలం శ్రీనివాస్, దేశిని కోటి, సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, , శ్రీరామ్ శ్యామ్, కొలకని రాజు, పొనగంటి సారంగం, పాత సత్యం,సాయిని రవి, శ్రీపతి నరేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు, అంబేద్కర్ అంటే ఒక్క్షనం అని, రాజ్యాంగ నిర్మాత, ఓటు హక్కు అనే గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి అని అన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణంలో నివసిస్తున్నామంటే అంబేద్కర్ చేసిన కృషి అని కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే రాజ్యాంగం రచించలేదని అన్ని వర్గాల వారికి రాజ్యాంగంలోని ఆర్టికల్ ల ద్వారా ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని వారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీల నాయకులు, మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణీ, వార్డ్ ఆఫీసర్లు, లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైనిక్ గురుకుల పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి మండలం రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాలలో సోమవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా సైనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులార్పించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ దార్శనికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందని, అంబేద్కర్ పై కాంగ్రెస్ కు కపట ప్రేమ ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ... అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్ లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. కానీ బిజెపి అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించుకుందని, పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు తగిన గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని, రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కార్యక్రమ కో ఆర్డినేటర్ ఆవుల సదయ్య, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, అంకటి వాసు, గుడిపాటి కొండల్ రెడ్డి, క్యాస వెంకటేష్, పల్లె వీరయ్య, హృతిక్, బొరగాల అజయ్, అనిల్, పర్థం శ్యామ్, గంధం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక:**

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వీణవంక బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కొండపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ ని భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని, దళితుల పట్ల పథకాల రూపంలో అనేక నూతన ఉరవడికి దళిత అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేదని, బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. దేశంలోని మధ్య తరగతి ప్రజలలో, పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు, మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ప్రోగ్రాం కన్వీనర్, కో కన్వీనర్లు ఈదునూరు కుమార్, మంతెన శ్రీనివాస్,మహకాళి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దాసరపు శ్రీనివాస్, పెద్ది మల్లారెడ్డి, ఎంగంటి శ్రీనివాస్, దాట్ల వీరాస్వామి, విజేందర్ రెడ్డి, బాబురావు, ఉడుత కుమార్, కొండారెడ్డి, మారం తిరుపతి రెడ్డి, బూత్ అధ్యక్షులు కుమార్, శ్రీనివాస్, కోరుకంటి రాజు, జీడీ రాజు, శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం,సమాన హక్కులు,స్వేచ్ఛ,గౌరవం,కలిగి నప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరినట్టు

## - అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

స్వాతంత్ర్య భారతదేశంలో సామాజిక న్యాయం, సమాన హక్కులు,స్వేచ్ఛ గౌరవం, బడుగు బలహీన వర్గాలకు దక్కినప్పుడే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు,కన్న కలలు నెరవేరినట్లు అవుతాయని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ 134వ జయంతోత్సవం సందర్భంగా మాదిగ సంఘ భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం జై భీమ్ లు అంటూ నినాదాలు చేస్తూ ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కోరుట్ల శ్రీ



షిరిడి సాయిబాబా దేవాలయంలో పేదలకు అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారతదేశ అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా అభివర్ణించారు.భారతీయ సమాజంలో కూడా దళితులు, పేదలు,మహిళలకు,సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తిగా కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత గా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం, స్వాతంత్రం,విద్,శ్రామిక,హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు.సమాజాభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వం తో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ లక్ష్మీనారాయణ,చెట్టుపెల్లి లక్ష్మణ్,చిట్యాల లక్ష్మణ్,తెడ్డు రాజం,చిట్యాల భూమయ్య, శనిగారపు రాజేశం,చిట్యాల లచ్చయ్య,చిట్యాల శ్రీనివాస్,బెక్కం అశోక్,యాటం కృష్ణ,చిట్యాల సాయి కృష్ణ,చిట్యాల ప్రభాకర్,దొబ్బల వెంకటేష్, తెడ్డ గంగారం,బొల్లె రమేష్,తాళ్ల పెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో134వ అంబేద్కర్ జయంతిఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రకాష్, మాజీ సర్పంచ్ శ్రావణ్, మాజీ ఎంపిటిసి రమణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ గీత, లక్ష్మి ,సంతోస్ పటేల్,ప్రశాంత్,జ్ఞానేశ్వర్ గౌడ్, వేణు, షాదుల్ల, ఆరిఫ్, మహ్మద్, రాజు, రాములు, జగన్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు.ఆగ సురేష్

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధ నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడ బ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఆగ సురేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కులో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తూ ఆయనకు ఉన్నత స్థానాన్ని కేటాయిస్తున్నాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్సిఐ ఆధ్వర్యంలో

## డాక్టర్ బి అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్ను పాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్దీర్ సూచనల మేరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమెన్ ఫోర్ట్ ఆధ్వర్యంలో హెచ్ఆర్సిఐ సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు లక్కం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం ప్రకారంగా భారతదేశంలో కుల, మత వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవిస్తున్నారని, ప్రతి పౌరుడు హక్కులను పొందాలని వాటి బాధ్యతలను గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుందారపు గంగాధర్, కుందారపు లావణ్య, కర్ణాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు

# ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి

**సూర్య మెట్‌పల్లి**



బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుం డాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజ ంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంత రం కృషి చేశారన్నారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో Amc డైరెక్టర్ సంగు గంగాధర్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్, టీ బీసీ జేఏసి జిల్లా శాఖల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయా సంఘాల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి,సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ,టీ బీసీ జేఏసి జిల్లా కార్యాల యాల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి డిండిగాల విఠల్,టీ బీసీ జెఏసి రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివప్ర సాద్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,యువజన అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్,కార్యదర్శి పంబాల రాం కుమార్,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య - కథలాపూర్**



మండల రైతు వేదిక కార్యాల యంలో సోమవా రం ముఖ్య మంత్రి సందేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా వీక్షించారు. భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి పోర్టల్ ప్రారంభ కార్యక్రమ సందేశంను మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి,ఎం ఈ వో యోగిత లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు చెదలు సత్య నారాయణ, అజీమ్, ఎ ఎం సి డైరెక్టర్ రమేశ్, బజాజ్ మహేష్, తిపిరెడ్డి ఆనంతరెడ్డి, మొయిాన్, అశోక్, ఎ ఇ వో లు శేఖర్, సంధ్య, మౌనిక, సుష్మశ్రీ, వైష్ణవి,హరీశ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మానం, గురువే ప్రత్యక్ష దైవం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని సంగం గ్రామంలో 83 నుండి 91 వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్వహించిన నల్ల శంకర్, మార్చి 31న పదవి విరమణ పొందారు, పదవి విరమణ పొందిన సందర్భ ంగా సంఘం గ్రామంలో 83 నుంచి 91 వరకు విద్యాభ్యాసంచిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం నిర్వహించారు, ఉపాధ్యాయుడు నల్ల శంకర్ మార్గదర్శకంలో విద్యాభ్యసించి పలు మేలుకువలు నేర్చుకొని ఈరోజు మేమందరం ఉన్నంత ఉద్యోగాలు పొందిన ఉన్నత స్థానంలో ఉన్నామని, వారి సేవలు మరువలేనివని వారు పెట్టిన భిక్షతోనే ఈ స్థానంలో ఉన్నామని పూర్వ విద్యార్థులు కొనియాడారు, ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నరేషం, విచ్చేశారు ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ, ఎవరు ఎంత పెద్ద హోదా లో ఉన్న ఓరి నీ స్థానంలోకి చేర్చింది గురువులేనని ఎవరు ఎంత హోదా వారైనా విద్య నేర్పిన గురువులను మరువలేరని ఈ స్థానం ఒక గురువులకు చెందుతుందని నాటి తరంలో ఉపాధ్యాయులకు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి ప్రత్యేక గౌరవం ఉండేదని కానీ నేటి తరంలో విద్యార్థుల తల్లిదండ్రులే ఉపాధ్యాయులపై అభియోగాలు మోపుతున్నారని, మండల విద్యాధికారి వివరించారు, నల్ల శంకర్ మాట్లాడుతూ నాకు ఆత్మీయ సంబంధం ఉందని నేను మొదటి అపాయింట్మెంట్ సంఘమేనని ఈకో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించానని, విద్యార్థులకు నైతిక విలువలను నేర్పి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా వారితో మంచి నడవ డిగా మెదులుతూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దామని వాహనా పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈరోజు సన్మానించడం అభినందనీయమని నల్ల శంకర్, అన్నారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమతా సైనిక్ ధళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం రాజ్యాంగం రచించారని తెలిపారు. వివక్షలు లేని సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి దేశ ప్రజలందరికి సమాన హక్కులు కల్పించా రని అయితే రాజ్యాంగం అమలుచేయడంలో పాలకులు విఫలమవుతున్నా రన్నారు. పేద ప్రజల హక్కులకోసం అందరూ ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ ధళ్ నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండలాధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట కార్యవర్గ సభ్యురాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య దంపతుల నూతన గృహ ప్రవేశా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి సోమవారంపాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలవాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, చేనేత సెల్ అధ్యక్షులు కొక్కుల గణేష్,బీర్పూర్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు నరసింగం,మాజీ జెడ్పిటిసి సభ్యులు పాత పద్మా రమేష్, బిజెపి నాయకులు ఓగుల అజయ్, గాదాసు రాజేందర్, బద్దెల గంగారాజం, ఆడెపు రమేష్, బండారి రవి,ఉయ్యాల స్వామి, భూమేష్, మామిడిపల్లి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతానికి ముప్పై ఏళ్లు

**-అనారోగ్య సమస్యలతో చతిస్గడ్ లో లొంగిపోయినా పీపుల్స్ వార్ నాయకురాలు వసంత**

**-ముప్పై ఏళ్ల తర్వాత కూతురు చెంతకు**



**సూర్య కోరుట్ల ప్రతినిధి**

ముప్పై ఏళ్ల క్రితం అజ్ఞాతంలో ఉండి ఆరు నెలల క్రితం చతిస్గడ్ పోలీసులకు లొంగిపోయిన ఓ మహిళ మావోయిస్టు ఎట్టకేలకు జగిత్యాల జిల్లా కోరుట్లలోని సొంతింటికి చేరారు. కోరుట్ల పట్టణానికి చెందిన పసుల రాంరెడ్డి అనే వ్యక్తి 1971లో పీపుల్స్ వారు చేరారు, కొంతకాలానికి అరెస్ట్ అయినా అతను జైలు జీవితం గడిపారు, జైలునుండి బయటకు వచ్చిన తర్వాత, కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన వసంత అనే మహిళను వివాహం చేసుకున్నాడు .వీరికి కుమార్తె జన్మించగా భవాని అని నామకరణం చేశారు, కొంత కాలానికి కుమార్తెను ముంబైలోని బంధువులకు అప్పగించి రామిరెడ్డి తో కలిసి వసంత కూడా పీపుల్స్ వారిలో చేరి అజ్ఞాతంలోకి వెళ్లారు. రామిరెడ్డి నాటి ఎల్లారెడ్డిపేట మండలం మద్దిమల్ల సమీపంలో 2001 సంవత్సరంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందాడు, అనంతరం వసంత అలియాస్ శాంతక్క, మమతక్కగా దండకారణ్యంలో బస్తర్ డివిజన్ కమిటీ సభ్యురాలుగా కొనసాగారు, అనారోగ్య సమస్యలతో సెప్టెంబర్ 2024 లో ఆమె చత్తీస్గడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసులకు లొంగిపోయారు. వారిచ్చిన సమాచారంతో ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరకాలలో నివసిస్తున్న ఆమె కూతురు భవాని మార్చి 10న కాంకేరి వెళ్లి తన తల్లిని చూసి భావోద్వేగానికి గురైంది, తనకు తన తల్లిని అప్పగించాలని పోలీసులకు దరఖాస్తు చేసుకుం ది., కాంకేర్ పోలీసులు ,ఎస్పి కృష్ణ ఈనెల 11వ తేదీన తల్లిని బిడ్డ భవానికి అప్పగించారు. భవాని తన తల్లితో కోరుట్ల కు రాగా ఇల్లు పూర్తిగా శిథిలమై పోవడంతో బంధువుల ఇంట్లో ఉన్నా రు, భవాని తన భర్త రాజుతో కలిసి ప్రస్తుతం పరకాలలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, తన తల్లిని తమతో పాటు పరకా లకు తీసుకెళ్ళనున్నట్లు భవాని తెలిపారు. వసం త పేరిట ఎనిమిది లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు కాంకేర్ పోలీసులు తెలిపారని, వసంత పేరిట ఆధార్ కార్డు లేకపోవటంతో రివార్డు రావడం కష్టం అని తెలిపారని,ప్రభుత్వం ఆధార్ కార్డు మంజూరు చెయ్యాలని కోరారు. ప్రస్తుతం వసంత మలేరియా జ్వరంతో బాధపడుతున్నట్టు తెలిపారు.మొత్తానికి దండకారణ్యంలో 30 సంవత్సరాలు గడిపిన వసంత ను అమె సోదరు డు, తన కుమార్తె వద్దకు చేరుకోవడంతో తల్లి కూతుర్లు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు..

# గురువుకు వందనం

**- నలుబై ఏళ్ల తర్వాత పూర్వవిద్యార్థులు గురుదక్షణ...ఘనంగా సన్మానం**

**- అడుగడుగునా స్వాగతం,అప్యాయంగా సత్కారం**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



మాతృదేవోభవ,పితృదేవోభవ,ఆచార్య దేవోభవ అంటారు,గురువును అమ్మనాన్నలతో సమానంగా గౌరవించాలంటారు,కానీ ఈ రోజుల్లో గురువులను అమ్మనాన్నలతో సమానంగా ఎవరు చూసుకుంటున్నారు,ఈ గ్రామ విద్యార్థులు మాత్రం అలాగే చూసుకుంటున్నారు,ఆ గురువు ఎవరు, ఆ గురువు కోసం విద్యార్థులు చేసిందేమిటో వివరాల్లోకి వెళితే..గ్రామ గ్రామమంతా కదిలింది, గురువు రాక కోసం ఎదురుచూసింది, వారు అనుకున్నట్లుగానే ఆ గురువు గ్రామంలోకి రాగానే పూలతో స్వాగతం పలికారు, అడుగున నిరాజానాలు తెలిపారు, గురువు పక్కన అడుగులు వేస్తూ ఆనందాన్ని పొందారు, జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంఘెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగాయి.1983 నుండి 1991 వరకు నల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు సంఘెం గ్రామంలో టీచర్ గా పని చేశాడు,ఆ సమయంలో చదువుకున్న విద్యార్థులు ఆయన చెప్పిన విద్యబుద్దులతో ఇప్పుడు గొప్పస్తాయిలో చేరుకున్నారు,శంకర్ మాస్టార్ అంటే వారికి ఎంతో అభిమానం,ప్రేమ,గ్రామంలో ప్రతి ఇంటిలో ఆయన శిష్యులు ఉంటారు,అందుకే ఆయనకు ఆ గ్రామంలో అత్మీయ సమ్మేళనం నిర్వహించారు,ఈ మద్యకాలంలో పదవి విరమణ పొందిన శంకర్ ఉపాద్యాయుడిన్ని ఘనంగా సన్మానించారు. నాలుబై సంవత్సారల క్రితం చదువుకున్న సుమారు 150 విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వనతడుపుల రమేష్,చిప్ప జగదీష్,జక్కని ధనుంజయ, దుదవేని భూమయ్య,నల్ల శంకర్,నల్ల రాజయ్య, పడాల శశిధర్,అన్నం రవి పాల్గొన్నారు..తమ గురువు,ఆయన సతీమణి ని సాదరంగా ఆహ్వానించారు,అడుగడుకున పూలతో స్వాగతం పలికారు,తమకు నలుబై సంవత్సరాల క్రితం విద్యబుద్దులు నేర్పిన గురువుకు తాము ఇచ్చే చిన్నపాటి గురుదక్షణ అంటున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గురువును సన్మానించారు,ఆయనతో బాల్యం లో జరిగిన విషయాలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులందరు హాజరయ్యారు,,తనకు దేవుడిచ్చిన బిడ్డలు తన శిష్యులని,ఇలా తనను ఓ గురువుగా అభిమానించటం ఎంతో ఆనందంగా ఉందని శంకర్ అన్నారు.సోషల్ మీడియాలో గురువు గురించి పోస్టులు పెట్టడం కాదు గురువుకు ఇలా తమ ప్రేమాభిమానాలను చూపించడం గొప్ప విషయం...

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి/బీమారం**



మేడిపల్లి, బీమారం రెండు ఉమ్మడి మండలాలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మేడిపల్లి మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పద్మావతి, బీమారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నీరజ,మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,వివిధ కార్యాలయాలలో సంబంధిత అధికారులు,వివిధ గ్రామాల లో పంచాయతీ కార్యదర్శులు, రెండు మండ లాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు,నాయకులు అన్ని గ్రామాలలో కులసంఘాల పెద్దమనుషులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



**సూర్య,రాయికల్**

రాయికల్ మండల చింతలూరు, బషీర్ పల్లె బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమ్హనికి ముఖ్య అతిధిగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మండల&పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తల పెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం నారాయణ,నాయకులు దారవత్ శ్రీను,అనుపురం రవి గౌడ్,అల్లెపు నర్సయ్య,రాజు,వెంకటేష్,రాజేందర్, సాయి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్టంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరికీ కూడా సన్న బియ్యం పంపిణీ చేస్తా మని ఎన్నికల మేని ఫెస్టోలో ప్రకటించిన హామీకి కట్టుబడి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు ద్యావనపల్లి గంగా ఇంటిలో భోజనం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత,మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం,ఏంబేరి సత్యనారాయణ,నేమూరి భూమయ్య, చిటిమెల్లి రంజిత్ గుప్తా,బొల్లె నరసయ్య,చిలువేరి విజయ్,అయిండ్ల గణేష్, తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మార్గం రాంజీ, అడ్విలింగాల్ గ్రామానికి చెందిన ఆదిల్: 14 న అర్ధరాత్రి 12.00 గంటల తర్వాత పోసానిపల్లి గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమ ంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్ లలో లక్ష్మాపూర్ గ్రామానికి తరలిస్తున్నారనే సమాచారం మేరకు మార్గమధ్యలో అడ్విలింగాల్ గేట్ వద్ద ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ సిబ్బంది తో ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.

## భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం.

**సూర్య,రాయికల్**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. రాయికల్ మండలం,పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుక లను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాపురపు నర్సయ్య,కాయితి శంకర్, చింతకుంట సాయికుమార్,అల్లే పురుషోత్తం,రామ్ కి, భూమయ్య, అశోక్, రాజేష్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్, నాయకులు కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్, ఆనందం, గోపాల్,నరేష్,రాకేష్ నాయక్, రాజ రెడ్డి,మసూద్,రాజేష్,నరసింహరెడ్డి, జక్కుల రవి, నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ కు జర్నలిస్టు సంఘాల నాయకుల నివాళి

**సూర్య జగిత్యాల**



భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరిం చుకొని జర్నలిస్టు సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. సోమవారం జిల్లా కేంద్రం లోని తహసిల్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధ్యావర సంజీవరాజు, ఐజెయూ జిల్లా నాయకులు బండ స్వామి, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జయ పాల్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాగం రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవీయ రాజకీయాలను ప్రభావితం చేసిన మహనీయుడు డా.బీ.ఆర్.అంబేడ్కర్

## - మానకొండూర్ ఎమ్మెల్యే : కవ్వంపల్లి డా.సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**

ప్రపంచ మానవీయ రాజకీయాలను ప్రభావితం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత అని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్, అన్నారం,లలితపూర్,వెల్ది,చెంజర్ల, ఊటూర్ , పచ్చునూర్, కొండపల్కల, రంగపేట,తదితర గ్రామాలలో అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మానకొండూర్ గ్రామంలో అంబేడ్కర్ సంఘ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్,బాబా సాహెబ్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.అంబేడ్కర్ నినాదాలతో యువత హోరెత్తించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ ప్రపంచ మేధావిగా కీర్తి గడించారని అన్నారు.ఆయన సాధించిన పెట్టిన సంక్షేమ ఫలాలను దేశ ప్రజలందరూ అనుభవిస్తున్నారని తెలిపారు. అంబేడ్కర్ అందరివాడు ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క మతానికో సంభందించిన వ్యక్తీ కాదని అతడు రచించిన రాజ్యాంగం తోనే దేశం నడుస్తుందన్నారు. మనం కళ్ళతో చూసిన దేవుడు అంబేడ్కర్ అని కొనియాడారు.బిజెపి పార్టీకి 400 ఎంపీ సీట్లు వచ్చినట్లు అయితే భారత రాజ్యాంగాన్ని రద్దు పరుస్తామని ప్రాథ మిక హక్కులను కాల రాస్తామని బిజెపి అనడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవ డం ప్రతి ఒక్క పౌరుడు హక్కు అని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి వరలక్ష్మి, మానకొండూరు సిఐ లక్ష్మీ నారాయణ, ఎంపీఓ కిరణ్ కుమార్, మానకొం డూర్ గ్రామ కార్యదర్శి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ పార్టీల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, కంది రాజిరెడ్డి,సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మర్రి ఓదెలు,రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు కొంద్ర సురేష్,బండి మల్లేశం,కనకం అశోక్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,దళిత సంఘాల నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య, హుజురాబాద్**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువతరం కృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుముఖ ప్రజ్ఞవేత్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి హుజురాబాద్ ఆర్డీఓ సిహెచ్ రమేష్ బాబు, హుజురాబాద్ మున్సిపాలిటి కమిషనర్ కేంసారపు సమ్మయ్య, అంబేద్కర్ జయంతోత్సవ కమిటి అధ్యక్షులు మారపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్ లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, సొల్లు బాబు, రుద్రారపు రామ చంద్రం, వేల్పుల రత్నం, ఆలేటి రవీందర్, పాక సతీష్, పుష్పలత, మారే పల్లి సుశీల, అక్కినపల్లి శిరీష, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయత రాములు, పోలాడి రామారావు, ప్రకాష్, చంద్రశేఖర్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, వినోద్ రెడ్డి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయ కులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు.

### పలుచోట్ల అంబేద్కర్ జయంతి వేడుకలు

హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో, విద్యుత్ కార్యాలయంలో, కోర్టు ఆవరణలో, బస్ డిపో ఆవరణలో, చెల్పూర్, పోతిరెడ్డిపేట తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్, టీఎస్ సింగ్, టిఐటి సారయ్య, అశోక్ బాబు, చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, మారేపల్లి సంజీవ రావు, రావుల భూపాల్ రెడ్డి, సిపిఎం నాయకులు కదిరే రమేష్, దాట్ల రత్నాకర్, లింగయ్య, శంకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా 37 వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ వరాల దేవేందర్ ఆధ్వర్యంలో జయంతి ఉత్స వాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగి సత్యనారాయణ, కేశావ్ రెడ్డి,చెప్పియాలా మురళి గౌడ్, గట్టు తిరుపతి, గాజర్ల శ్రీకాంత్(356 పోలింగ్ బూత్ అధ్యక్షులు ),శ్రీపాల్, శ్రీకాంత్,హనుమంతు, రవి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలే దేశానికి ఆదర్శం

## - రఘుపాల్ రెడ్డి

**సూర్య, వీణవంక**



అంబేద్కర్ ఆలోచనలే దేశానికి ఆదర్శమని, సమాజంలోని అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాట యోధుడు, సమసమాజ స్వాప్నికుడు దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాం గ రూపకర్త, జాతీయవాది, న్యాయకొవిదులు, భారతరత్న బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం వీణవంక మండల కేంద్రంతో పాటు గంగారం గ్రామంలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహానికి ఎక్కటి రఘు పాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, న్యాయ రాజకీయ రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావి తరాల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. నేటి యువతరం, మనమందరం అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కుల, మత రహిత సమాజంకోసం అంకితం కావాలని పిలుపునిచ్చారు. కాగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, డైరెక్టర్ సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు సతీష్ యాదవ్, పంజాల సతీష్ గౌడ్, మేకల ఎల్లారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, సంపత్ రెడ్డి, పుల్లూరి కుమార్, గూడెపు కోమల్ రెడ్డి, కాసం మల్లారెడ్డి, పుల్లూరి, సంపత్, శ్రీనివాస్, మేర్గు రాజు, సాగంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

### టీజీ ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ టీజీ ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పర్యవేక్షణ ఇంజనీరు మేక రమేష్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ కి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయుల జయంతుల కార్యక్రమానికి వచ్చిన అందరూ తమ వంతు అంకిత భావంతో పని చేయాలన్నారు. మహనీయుల ఆశయాలను నెరవేర్చాలన్నారు అలాగే విద్యుత్ ఉద్యోగులు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించాలన్నా రు. ఈ కార్యక్రమంలో డిఇలు జంపాల రాజం. ఎస్ఐఓ వి రాజేంద్రప్రసాద్. ADEsఅంజయ్య శ్రీనివాస్ ఏవోలు పిఓ B. చంద్రయ్య అన్ని యూనియన్లు అసోసియేషన్ నాయకులు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ శ్యామయ్య తిరుపతి విద్యుత్తు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శ ప్రాయుడు బాబా సాహెబ్ అంబేద్కర్

## -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం చొప్పదండిలో ఘనంగా జరిగింది. మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మొదట అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం అనుసరించినప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కదారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ,మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూరు మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మానకొండూరు సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజిత్ రావు జన్మదిన వేడుకలు సోమవారం గంగిపల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయన అభిమానులు గ్రామస్తులు కేకు కట్ చేసి సీట్ల పంపిణీ చేశారు. డీసీసీ ప్రధాని కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ మాట్లాడు వాల అంజిత్ రావు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధిలో తన వంతు భూమిక పోషిస్తున్నాడని ఆయన అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజాసేవలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు భవిష్యత్తులో మరిన్ని జరుపుకోవాలని కోరారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాశం రామకృష్ణ,నాయకులు రావుల చిన్న రవి,పెద్ద రావి, మాశం సాగర్, ముల్కల దేవదాసు,జగ్గయ్య,పరిపెల్లి వేణుగోపాల్ రెడ్డి,బాండ రాజు,మాజీ ఎంపిటిసి చాలిగంటి సంపత్,ఆకుల మోగిలి, మూల రాజు,సూరం సురేష్,తదితరులు ఉన్నారు....

# అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూరు మండలం ఖాదర్ గూడెం గ్రామంలో గ్రామ అంబే ద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుక లను పురస్కరించుకుని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ లో పెట్టి గ్రామంలో డప్పు చెప్పుల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కాగా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అంబేద్కర్ అధ్యక్షులు జిల్లాల కొమరయ్య, ఉపాధ్యక్షులు తాళ్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జిల్లాల రాజు, కోశాధికారి తాళ్ల అంజయ్య, మాజీ సర్పంచి సాయి వేణి రాజు, వర్క్ కమిటీ చైర్మన్ జిల్లాల సంపత్ తదితరులు ఉన్నారు..

# మౌలాన్ ఖేడ్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మౌలాన్ ఖేడ్ గ్రామం లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకుడు కుసలకంటి సాయిలు సోమవారం ఉదయం బాబాసాహెబ్ అంబేద్కర్ .చిత్రపటానికి. పూలమాల వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా విలేజ్ అధ్యక్షుడు కుసుల కంటే సాయిలు మాట్లాడుతూ ఎంతో శ్రమ వల్ల అందరూ సమానమే,ఆని బాబాసాహెబ్ అంబేద్కర్ .భారత్ రాజ్యాంగం లో ఆర్టికల్ రాయడం ద్వారా కార్మికులకు, అందరికీ. సంక్షేమ పథకాలు అందడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి హనుమంతు సలాతరుడు రాజు . రమేష్ మైపాల్ చంద్రశేఖర రావు శ్రీనివాస్ అశోక్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అందరివాడు....

## అంబేద్కర్ జయంతి వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు

### - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**సూర్య ముత్తారం**

అంబేద్కర్ అందరి వాడని అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో అంబేద్కర్ అందరి వాడని శ్రీధర్ బాబు కొనియాడారు. మచ్చ పేట గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బవుల గుట్టకు వెళ్లే సిసి రోడ్డు పూర్తయినందున రోడ్డున ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం



వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్ట మొదటి సారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకులు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. పెద్దపల్లి పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామనిమంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఆర్ అండ్ బి ఎస్.ఇ. కిషన్ రావు, ఈఈ భావ్ సింగ్, ఆర్డీవో సురేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్జీ 2 ఏరియాలో బాబా సాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ 2 ఏరియాలో బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనంల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచశీల జెండా ను ఆవిష్కరించిన అనంతరం బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సుందరీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హాజరైన అతిథులు బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను భారతీయుల హృదయాలలో నాటాడు. అస్పృశ్యత వ్యవస్థను ఖండిస్తూ, మహిళలకు హక్కులను, బడుగు బలహీన వర్గాల రక్షణ కోసం చట్టాలను రూపొందించారని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. వారు అందించిన ఫలాలను అందుకోవాలంటే ప్రతి ఒక్కరూ విధ్యావంతులై ఉండాలని వారు అన్నారు. అనంతరం ఉద్యోగులు అందరూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ప్రతినిధి పాల నరేష్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, నరేష్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి , ఎస్సీ లైజనింగ్ అధికారి ఎస్.అనిల్ కుమార్ ఇతర నాయకులు పెరుక మొగిలి, బొక్కల శ్రీనివాస్, ఎస్.పోచయ్య, బి.శంకర్ నాయక్, దుర్గా ప్రసాద్, అజ్మీరా కిషోర్, అన్ని సంఘాల నాయకులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి..!

### - పెద్దపల్లి ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు

**సూర్య ఎలిగేడు**



అణగారిన వర్గాలకు సంక్షేమం కోసం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి చేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే విజయ రమణారావు ఎలిగేడులో అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాలు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందరికీ ఆచరణీయమైన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు మండల కేంద్రంలో అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేయించారని దళిత సంఘం నాయకులు కోరగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి చంద్రయ్య మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు మండిగ రేణుక, మాజీ ఎంపీపీ కవంపల్లి లక్ష్మి,దళిత సంఘం నాయకులు బాపయ్య, ప్రభాకర్ , దుర్గయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు నాయకులు పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో, కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు,ఆయా పార్టీల నాయకులు గడ్డం మల్లయ్య, పాల మహేష్, ఇనుగాల రాజయ్య ,తాంద్ర కృష్ణ, గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్, తులా మనోహర్ రావు, ఆర్ ఐ రేవెల్లి నిహారిక, జూకంటి శిరీష, జూపాక ఉమామహేశ్వర్, గూడెం జనార్దన్ రెడ్డి, ఆడేపు రాజు, బంగారు రమేష్ ,ఎండి మునీర్ అంబాల రాజేందర్ ,మొగిలి సదానందం, మాదాసి సతీష్, సబ్బని రాజమల్లు, మొగిలి సదానందం, పొట్యాల మొండయ్య, మాదాసి చందు, గోలి సుధాకర్, దంతనపల్లి ధర్మయ్య, సిరికొండ కొమురయ్య, మంద రాజేందర్, పొన్నమినేని దేవేందర్ రావు , పాల రాజేశం, తాంద్ర రాజేష్, తూండ్ల రాజయ్య ,దంతనపల్లి చిన్నస్వామి, మహిళలు, ఆయా పార్టీల నాయకులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## నిరుపేద ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సాయం అందించండి

### - పెగడపల్లి గ్రామస్తుల విన్నపం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన తెట్టు సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. నిరుపేదైనా సురేష్ హాస్పిటల్ ఖర్చులకోసం దాతలు ఆర్థిక సహాయం చేయండి అని గ్రామస్తులు కోరుతున్నారు. గత శనివారం సిసి రోడ్డు పనులకు వెళ్లిన సురేష్ తిరిగి ఇంటికి వస్తుండగా అదుపుతప్పి తన ద్విచక్ర వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం కరీంనగర్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం సురేష్ ది. గ్రామస్తులు తలవ కొంత పోగుచేసి సుమారు లక్ష రూపాయల వరకు ఆర్థిక సాయం అందించారు. ఈ పరిస్థితిలో సురేష్ హాస్పిటల్ ఖర్చులకోసం దయామయులు ఆర్థిక సహాయం అందించేవారు ఫోన్ నెంబర్ 9866260873 కు పంపించాలని పెగడపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వివిధ గ్రామాల్లో మృతుల కుటుంబాలను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ లో..ఆటో యూనియన్ నాయకులు ఎండి.యాసిన్ తండ్రి అబ్బాస్ అలీ(80) తెల్లవారుజామున ఆకస్మికంగా చనిపోగా, బాధిత కుటుంబాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో.. యజమాని నీ కోల్పోవడం బాధాకరమని అన్నారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగేపల్లి లో గొల్లపల్లి రాయమల్లు సతీమణి రమాదేవి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్న, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, వనం రాంచందర్ రావు, బర్ల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, బుచ్చిబాబు, అరెల్లి కొమురయ్య, ఏల్లె రాంమూర్తి, వేగోళపు శ్రీనివాస్, చిందం మహేష్, కాట%శీ% సత్యం, గొర్రె నరేష్, కొలిపాక సారయ్య, మైదం వరప్రసాద్, దాసరి శివ, ఉడుత శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పబ్బతి రాధ రెడ్డి, కొర కొప్పుల నీరజ, కెక్కర్ల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో తహసిల్ చౌరస్తా వద్ద డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని,కేక్ కట్ చేసి, ప్రసంగించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని , ఆ మహానేత కన్న భారతావని కోసం కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజిక



సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు.1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య - ఉద్యమించు - సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ,జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జగిత్యాల డిఎస్పి దుర్యేటి రఘు చందర్, కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ ఛైర్మన్ జ్యోతి లక్ష్మణ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, నాయకులు, అధికారులు, ప్రజలు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో మాజీ సింగిల్ విండో చైర్మన్ గుండె పోటుతో మృతి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొండాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి(54) సోమవారం ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లక్ష్మారెడ్డి భౌతిక కాయం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.లక్ష్మారెడ్డి అంత్య క్రియల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య. ఆర్మూర్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల విగ్రహానికి వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, దళిత సంఘాలు, ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్మూర్ దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, వీరభద్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా క్రైస్తవులు, ముస్లిం సోదరులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన సభ్యులు కోటేశ్వర్,జంగం అశోక్, ఆవుల అశోక్, గుమ్మడి చంద్రయ్య పింజా భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించండి

**సూర్య, భీమ్‌గల్**



పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతి వ్యాపారి తమ దుకాణం ఎదు ట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లని సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి కోరారు. సోమవారం సర్వసమాజ్ బిల్డింగ్ లో స్థానిక సిమెంట్, ఎలక్ట్రికల్, ఐరన్ మార్చంట్ వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రతి షాప్ యజమాని తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తద్వారా పట్టణంలో ఎవరు అనుమానస్పదంగా కనిపించినా, కొత్త వ్యక్తులు సంచరించిన సీసీ కెమెరాల ద్వారా ఉపయోగం కలుగుతుందని అన్నారు. గతంలో ప్రజలు, సర్వసమాజ్, వ్యాపారుల సహ కారంతో పోలీస్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు దాదాపు పనిచేయడం లేదని, వాటి నిర్వహణ కూడ భారం అవుతుందని అన్నారు. ఊరంతా కెమెరాలు ఏర్పాటు చేసి, నిర్వహణ లేక పోవడం తో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. అలా కాకుండా ప్రధాన కూడళ్ళలో ఉన్న షాప్ లోపల, బయట కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నిర్వహణ సులభం అవ్వడంతో పాటు నేరస్తులను, దొంగలను పట్టుకోవడం తో పాటు శాంతి భద్రతల పరిరక్షణ లో కీలక పాత్ర వ్యాపారులు పోషించిన వారు అవుతా రని అన్నారు. సీసీ కెమెరాలు పట్టణం లోని అన్ని వ్యాపార సంస్థల్లో ఏర్పాటు చేయడం ద్వారా పట్టణం అంతా సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అవు తుందని పేర్కొన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆయా ఏరియాలోని సీసీ కెమెరాలు పరిశీలన చేయడం ద్వారా పోలీసులకు కేసులు చేదించడం సులభం అవుతుందన్నారు. శాంతి భద్రతలు, పట్టణం ప్రశాంతంగా ఉండేందుకు సర్వసమాజ్ తీసుకుంటున్న నిర్ణయానికి వ్యాపారులు సహ కరించాలని కోరారు.

## పాత లక్ష్యాలతో వ్యక్తి దారుణ హత్య

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిక్లీ గ్రామంలో పాత లక్ష్యాలతో ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది.నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం చిక్లీ గ్రామానికీ చెందిన కారం నవీన్ అనే వ్యక్తి భూమి తగాదాల పాత లక్ష్యాలతో ర్యాపని చిన్న గంగారాం అనే వ్యక్తిపై ఆదివారం ట్రాక్టర్ తో ఢీ కొట్టగా ట్రాక్టర్ ముందు టైర్ అట్టి వ్యక్తిపై ఎక్కించగా స్థానికులు 108 అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మరణించడం జరిగింది.మృతిని కుమారుడు ర్యాపని శ్రీకాంత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## జివిఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయాలి

**- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

**సూర్య నిజాంసాగర్**



జివిఆర్ ట్రస్టు ద్వారా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం సాయంత్రం మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి తన తండ్రి పేరిట జివిఆర్ ట్రస్టును ఏర్పాటు చేయగా దాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ట్రస్టు ద్వారా ప్రజలకు ఉపయోగపడే మంచి పనులను సేవా కార్యక్రమాలను చేయాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఆదివాసి లంబాడీ ప్రజలు తమకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని దానివల్ల ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో కొన్ని గ్రామాల్లో విద్యా ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, ఆకాష్, లోక్య నాయక్, సవాయి సింగ్, షేక్ మోయిన్,సంతోష్ రాథోడ్, గంగి రమేష్, కృష్ణారెడ్డి, రమేష్ సెట్, సయ్యద్ అతిక్, నారాయణరెడ్డి రాంచందర్ గౌడ్ రెడ్డి అంజయ్య కుమ్మరి సంగయ్య గొల్ల కృష్ణయ్య, సరస్వతి, సిద్దులతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ పట్టణానికి చెందిన మధు పరిమళ వాణి అనే రిటైర్డ్ ఉపాధ్యాయురాలుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. హైదరాబాదులో సోమవారం హలీల్ సంగీత స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. ఒక గంటలో కీబోర్డ్ ఇన్స్ట్రుమెంట్ వాయించి ఇంస్టాగ్రామ్ లో అప్లోడ్ చేశారు. ఒకేసారి ఒక్క 10 46 మంది పాల్గొన్న సందర్భంగా నిర్వాహకులు అవార్డుకు ఎంపిక చేశారు. దీంతో ప్రముఖ దైవ జనుడు బ్రదర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అగస్టీన్, దండిగా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన జిల్లా మహిళా బిజెపి నాయకురాళ్లు**

**సూర్య సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర నాయకుడు బత్తిని దేవేందర్ పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్ ఆధ్వర్యంలో జనతా పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అని కీర్తించారు. అనంతరం మధ్యాహ్నం బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి హైమారెడ్డి పార్టీ కార్యాలయానికి రావడంతో బిజెపి జిల్లా మహిళ నాయకురాలు మ్యాథరి సుజాతశ్రీనివాస్ వారితో ముచ్చటించారు పార్టీ కార్యక్రమాల గురించి మాట్లాడారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, బత్తిని దేవేందర్‌లు మాట్లాడారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేల పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు దళితుడైన రామ్నాథ్ కోవింద్, ఆదివాసి బిడ్డ ద్రౌపది ముర్ము లను రాష్ట్రపతిగా చేసిందని అన్నారు. అనగారిన వర్గాల్లో వెలుగులు నింపినా అంబేద్కర్‌కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసినదని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు 27 మంది ఓబీసీల కు 8 మంది మహిళ లకు మోదీ ప్రభుత్వం క్యాబినెట్లో చోటు కల్పించారని అన్నారు. కు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ రవీందర్ రావ్, వీరి వెంట బాణాల లక్ష్మారెడ్డి, పైడి ఎల్లారెడ్డి, శ్రీమతి హైమారెడ్డి



బిజెపి ఎల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.